వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 23 జనవరి 2025

## భూ రీ సర్వేను పరిశీలించిన జేసి

దువ్వూరు, జనవరి 22, ప్రభాతవార్త:





మండల పరిధిలోని ఇడమడక రెవెన్యూ గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా జరుగుతున్న భూ రీసర్వే కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ అధితి సింగ్, ఆర్డీఓ సాయిశ్రీ లు బుధవారం నాడు పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ ఇటివల భూ రీసర్వే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని అందులో భాగంగా ఇడమడక గ్రామంలో జరుగుతున్న రీ సర్వేను పరిశీలించి అక్కడ ఉన్న వీఆర్వోలకు, గ్రామ సర్వేయర్లకు పలు సూచనలు చేశారు. రీ సర్వే చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే అక్కడే నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. నిషేధిత భూముల జాబితా, ఫ్రీ హోల్డ్ భూములు తదితర నివేదికలను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇక్బాల్ బాష, డిటీ కరీముల్లా, వీఆర్వోలు పాల్గొన్నారు.

## విరగ్గాసిన నెల్లికాయలు

రామసముద్రం, జనవరి 22 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో ఓ నెల్లిచెట్లుకు నెల్లికాయలు విరగ్గాసాయి. వివిధ పనులపై ప్రభుత్వ తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరూ చెట్టుకుకాసిన కాయలను చూసి విరగ్గాసిందంటూ పలువురు చర్చించుకొంటున్నార. నెల్లికాయలను పలువురు ఆసక్తి తింటున్నారు.



# ఆంధ్ర రాష్ట్రానికి మణిహారం విశాఖ ఉక్కు

## నాడు అమ్మాలని జగన్..నేడు నిలబెట్టిన సిఎం

### రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాజంపేట అర్బన్, జనవరి 22 ప్రభాతవార్త

జగన్ హయాంలో విశాఖ ఉక్కును అమ్మేయాలని ప్రయత్నిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టుపట్టి ప్రాణం పోశారని, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదానికి జవసత్వాలు నింపారని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషితోనే విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా లభించిందన్నారు. ఉత్తరాంధ్రకే కాక యావత్ ఆంధ్ర రాష్ట్రానికి మణిహారం విశాఖ ఉక్కు అని అభివర్ణించారు. విశాఖ ఉక్కుపరిశ్రమాభివృద్ధికి చంద్రబాబునాయుడు కృషి మరువలేనిదన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్‌రెడ్డి శతవిధాలా ప్రయత్నం చేశారని విమర్శించారు. వేలాదిమంది తెలుగు వారు కలిసి వీరోచిత పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధీవింప చేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తోందన్నారు. నాపై ఉన్న కేసుల నుంచి నాకు విముక్తి కల్పించండి, కావాలంటే మా రాష్ట్రాన్ని తాకట్టు పెడతానని గతంలో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఢిల్లీ వెళ్లేవాడు,అదే నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబు హస్తినకు వెళ్లి ప్రధాని మోదీతో కలిసి వస్తూ 3 లక్షల కోట్ల నిధులు తెచ్చుకున్న ఘనత దక్కించుకున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన వెళ్లి వచ్చిన ప్రతిసారి ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం గుడ్ న్యూస్ చెబుతూనే ఉందని పేర్కొన్నారు.ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంటును కాపాడేందుకు 11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోద ముద్ర వేసి అధికారిక ప్రకటన ఇచ్చిందన్నరు.ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి కి సామర్థం ఉన్న విశాఖ స్టీల్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ సంక్షేమం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లయినా అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమార స్వామికి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ భరత్ తదితరులు విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జిఎస్టి చెల్లింపులకు 500 కోట్లు, ముడి సరుకుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు 1150 కోట్లు, మొత్తం రూ.1650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించిందన్నారు.1994లో నష్టాల పేరుతో బిఐఎఫ్ఆర్ ప్రమాదం ఏర్పడితే దాన్ని అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి పునర్వ్యస్థీకరణ జరపకుండా ప్లాంట్ ను అమ్మడానికి ప్రయత్నించిందని, అందుకు ఎర్ర నాయుడు నేతృత్వంలో టిడిపి ఎంపీలు పోరాటంతో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. 1998లో నాటి ప్రధాని వాజ్పేయితో మాట్లాడి 1650 కోట్లు తీసుకువచ్చి విశాఖ ఉక్కును పరిరక్షించారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రుణాన్ని ఈక్విటీగా మార్చాలని రుణంపై వడ్డీని మాఫీ చేసి బి ఐ ఎఫ్ ఆర్ కు వెళ్లకుండా తప్పించాలని టిడిపి ఎంపీలు కోరడంతో నాటి ఉక్కు శాఖ



మంత్రి నవీన్ పట్నాయక్ 1333 కోట్లు రుణాన్ని ఈక్విటీగా మార్చడంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ సమగ్రాభివృద్ధి కోసం కన్సల్టెంట్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉక్కు కర్మాగారానికి రికార్డు స్థాయిలో లాభాలు వచ్చేలా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేయడం జరిగిందని 2002లో అప్పటి కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొనడం జరిగిందన్నారు. అప్పుడు నష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభం నుంచి స్టీల్ ప్లాట్ ను గట్టెక్కించింది చంద్రబాబు నాయుడే అన్నారు. తప్పుడు కూతలతో వైసిపి ఎంత దుష్ప్రచారం చేసినా వారి మాటలను వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

# రెవెన్యూ సేవలో మహిళా సర్వేయర్లు

-గ్రామస్థాయిలో కీలకం



గ్రామ స్థాయి సర్వేయర్లు సూచనలు ఇస్తున్న మండల సర్వేయర్లు కిరణ్మయి

పీలేరు,జనవరి 22 ప్రభాతవార్తః

భారతదేశ చరిత్రలో రాజ్యాంగ బద్ధమైన విధులలో మహిళా పాలకులు, అధికారిణిలు రాణిస్తూ తమ కంటూ ప్రత్యేకతను చాటుకుంటూ వస్తున్నారు. నాటి రజియా సుల్తానా నుంచి, ఆదునిక ప్రపంచంలో ఇందిరాగాంధీ తరహాలో మహిళా ఉద్యోగులు విధులు నిర్వహిస్తూ తమకంటూ సత్తాను చాటుకుంటూ గుర్తింపు పొందుతున్నారు. పీలేరు మండలంలో మండల సర్వేయర్ తో పాటు గ్రామస్థాయి సర్వేయర్లు 7మంది ఉన్నారు. ప్రస్తుతం రీసర్వే పనుల్లో రెవెన్యూ శాఖ తలమునకలై కసరత్తు చేస్తున్నారు. ఫ్రీహోల్డ్ జాబితాలో తప్పులు ఉన్నాయని జిల్లా కలెక్టర్‌నుంచి తీవ్రమైన ఒత్తిళ్లు ఉన్న నేపథ్యంలో మండల గ్రామ స్థాయి సర్వేయర్లు కీలకం కానున్నారు. దీనికితోడు గ్రామీణ ప్రాంతాల్లో 70 శాతం ప్రజలు భూ సమస్యలపై కార్యాలయాలకు వచ్చి అర్జీలు సమర్పిస్తున్నారు. వీటి పరిష్కారంలో సర్వేయర్ కీలకంగా ఉండటంతో వారి సేవలను విరివిగా ఉపయోగించుకోవడానికి రెవెన్యూ శాఖ కసరత్తు చేస్తుంది. ఈకసరత్తులో భాగంగా మహిళా సర్వేయర్లు వచ్చిన అర్జీలను పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతున్నారు. జిల్లా, మండల స్థాయి ఉన్నతాదికారుల సూచనల మేరకు సమస్యలు ఉన్న ప్రాంతాల్లో, రైతులు పెట్టుకున్న అర్జీల పరిష్కారానికి కార్యదీక్షలవుతున్నారు. పీలేరు మండలంలో ఇటీవల ముగిసిన రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి 750 అర్జీలు వచ్చాయి. వీటిలో అధిక శాతం భూసమస్యలపైనే ఉండటం గమనార్హం. ఈ అర్జీల పరిష్కారానికి క్షేత్ర స్థాయిలో పరిశీలించి భూముల సర్వే చేయడానికి కార్యాచరణతో ముందుకు వెళుతున్నారు. ఈభూసమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో సర్వే చేయడానికి మండల సర్వేయర్ కిరణ్మయి,వీరికి సారధ్యం వహిస్తోంది. ఆమె ప్రోత్సాహంతో గ్రామస్థాయి సర్వేయర్లు అన్నపూర్ణ, ప్రబంద, అమత, జశ్విని, శిరీషా, అల్పియా తదితరులు ఎంతో ఉత్సాహంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యాత్మక భూములను సర్వేచేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపుతున్నారు. మహిళలుగా సర్వేయర్ల బాధ్యతలు నిర్వహిస్తూ ఉన్నతాధికారుల నుంచి ప్రసంశలను అందుకుంటున్నారు. వీరి సేవలను వినియోగించుకోవడానికి జిల్లా స్థాయి అధికారుల సైతం వెనుకాడటం లేదు.

# రాజంపేటలో శోభయమానంగా శ్రీరామ శోభాయాత్ర

రాజంపేట అర్బన్, జనవరి 22 ప్రభాతవార్త

అయోధ్యలో బాల రాముడు విగ్రహ ప్రతిష్టించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా రాజంపేటలో శోభాయాత్ర ఘనంగా శోభాయాత్రతో రాజంపేట కాషాయ జండాలతో రెపరెపలాడింది. శోభా యాత్ర బుధవారం రాజంపేటలోని మన్నూరు ఎల్లమ్మ ఆలయం నుండి మెయిన్ రోడ్డు ఆర్ఎస్ రోడ్డు మీదగా రైల్వే స్టేషన్ శ్రీరాముడు గుడి వరకు నిర్వహించారు. మరోవైపు భారీ ఎత్తున బైక్ ర్యాలీ శోభాయాత్ర జరిగింది. అయోధ్యలో బాలరాముడు విగ్రహ ప్రతిష్టించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా హిందూ బంధువులు అందరూ కలిసి జై శ్రీ రామ్ అంటూ నినాదాలు చేస్తూ భారత్ మాతాకీ జై అంటూ వందేమాతరం నినాదం చేసుకుంటూ పెద్ద ఎత్తున ఆనందతో కోలాహలంంగా శోభాయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజంపేటలోని హిందూ బంధువులు, బిజెపి, విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్, బజరంగదళ్, యువకులు పాల్గొన్నారు.





# పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి

రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ వెంకటరావు



కె.వి పల్లి జనవరి 22 ప్రభాతవార్త ః

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాడి పరిశ్రమ అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని పశుసంవర్ధక శాఖ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ వెంకట్రావు అన్నారు. బుధవారం మండలంలోని ఎంవి పల్లె పంచాయతీ చీనేపల్లిలో పశు వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధి చేయడంపై రాష్ట్ర రాష్ట్రమంతా పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు రాష్ట్రంలోని పశువులకు, గొర్రెలకు, మేకలకు అవసరమైన చికిత్సలు చేసి మందులు పంపిణీ చేస్తున్నారు అనంతరం చినేపల్లెలో ఉపాధి హామీ పథకం లో సాగుచేసిన గడ్డిని పరిశీలించారు అక్కడే నిర్మాణంలో ఉన్న గోకులం షెడ్డును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య శాఖ అధికారి గుణశేఖర్ పీలేరు రవికుమార్ పశువైద్యాధికారి మునిచంద్రారెడ్డి పశువుల యజమానులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ లేఔట్లలో చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలి





రాయచోటి, జనవరి 22 ప్రభాతవార్త

రాయచోటి మండలం దిగువ అబ్బవరం "పీఎంఏవై ఎన్టీఆర్ నగర్" గృహ నిర్మాణ లేఔట్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం రాయచోటి రూరల్ దిగువ అబ్బవరం "పీఎం ఏవై ఎన్టీఆర్ నగర్" గృహ నిర్మాణ లేఔట్‌లో జరుగుతున్న పనులను ఆకస్మితంగా తనిఖీ చేశారు. సదరు లేఔట్ మరియు ఏపీ మోడల్ స్కూల్ ఎదురుగా ఉన్న లేఔట్లలో సీసీ రోడ్ల నిర్మాణ ప్రగతి, విద్యుత్ పోల్స్, మరియు లైన్ల ఏర్పాటు, నీటి వసతి, ఇతర మౌలిక వసతుల కల్పన, ఆర్చి నిర్మాణం తదితరాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు జారీ చేశారు. చేపట్టిన పనులను ఈ మాసంతంలోగా నాణ్యతగా పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పనుల పూర్తిలో భాగంగా రోజువారి ప్రగతిని తనకు తెలియజేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఎస్ఈ దయాకర్ రెడ్డి, హౌసింగ్, డ్వామా పీడీలు శివయ్య, వెంకటరత్నం, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ప్రసన్నకుమార్, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, ఆర్‌బిఎస్ ఈ సహదేవరెడ్డి విద్యుత్తు, హౌసింగ్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి సారధ్యంలో కాలనీ అభివృద్ధికీ కృషి



రాయచోటి జనవరి 22 ప్రభాతవార్త

రాయచోటి సహకార గృహ నిర్మాణ సంఘం నిర్వహించిన ఎన్నికలలో 6 గురు మెంబర్లు బలపరచడంతో అధ్యక్షుడిగా ఏకగ్రీవమైన మంత్రి సోదరుడు మండిపల్లి రాహుల్ కుమార్ రెడ్డి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో కాలనీలోని అందరికీ అందుబాటులో ఉంటూ మౌలిక సదుపాయాలు ఏర్పాటు కు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎన్నికైన రాహుల్‌రెడ్డి తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికులకు లక్ష రూపాయల నగదు బహుమతి

కడప, జనవరి 22 ప్రభాతవార్త

పారిశుద్ధ్య కార్మికుల కృషిని గౌరవిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ముగ్గురు పారిశుద్ధ్య కార్మికులకు నగదు బహుమతిని బుధవారం తన ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ మైదుకూరు మున్సిపాలిటికి చెందిన పారి శుద్య కార్మికులు పి.అమ్ములమ్మ, జి. చెన్నమ్మ, యం.గంగాధర్..లు విలువలు పాటిస్తూ విధులపట్ల అంకిత భావంతో సమాజ శ్రేయస్సుకు ఎంతో విలువైన సేవలందిస్తున్నారన్నారు. ప్రతి రోజు ఉదయం 5.30 గంటలకే విధులకు హాజరై మైదుకూరు రోడ్లు, టౌన్, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం జరుగుతోంది. వీరి కృషి, పట్టుదలను గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 18 న మైదుకూరు సభలో ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ముగ్గురు పారిశుద్ధ్య కార్మికులకు మూడు లక్షల నగదు బహుమతిని ప్రకటించారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఈ హామీని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఆ ముగ్గురు పారిశుద్ధ్య కార్మికులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున మూడు లక్షల నగదు (చెక్కు రూపంలో) బహుమతిని అందించారు. తమ సేవలను గుర్తించినందుకు పారి శుద్య కార్మికులు ముఖ్యమంత్రికి, కలెక్టరు కు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జేసి అదితి సింగ్, మైదుకూరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.







# కోడిపందెం ఆడుతున్న ముగ్గురిపై కేసు

నిమ్మనపల్లె, జనవరి 22 ప్రభాతవార్త :

మండలంలోని తురకపల్లె సమీపంలో కోడిపందెం ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిప్పేస్వామి బుధవారం తెలిపారు. వీరితో పాటు రూ.5500, రెండు కోళ్ళను స్వాధీనం చేసుకొన్నామన్నారు.

## మైనార్టీలకు అండ దండ చంద్రబాబే

రాజంపేట, జనవరి 22 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మైనార్టీ రాయితీ రుణాలకు పచ్చ జెండా ఊపారని, ముస్లింలకు అండ దండగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిలుస్తున్నారని, మైనార్టీ వర్గాల వారు ఉపాధి పొందేందుకు వీలుగా రాయితీ రుణాలను ఈ ఏడాదికి గాను 326 కోట్ల రూపాయలతో. 49 218 మంది మైనార్టీలకు లబ్ధి చేకూరనున్నదని. మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాజంపేట నియోజకవర్గం అధ్యక్షులు గండికోట గుల్జార్ భాష తెలియజేశారు. ఇందులో రాయితీ మొత్తము రూ.152.50కోట్లు కాగా. యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకుల నుంచి అంతే మొత్తము అనగా 152.50 కోట్లు రుణంగా ఇప్పిస్తారన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా మైనార్టీల అభివృద్ధికి గాని మైనార్టీల. యువతను ప్రోత్సహించుటకు రుణాలు గాని విడిపించలేదన్నారు. కూటమి ప్రభుత్వములో చంద్రబాబు నాయుడు బిజెపితో భాగస్వామ్యం అయినా కూడా ఇంత పెద్ద మొత్తము రాయితీ రుణాలకు పచ్చ జెండా ఊపినందుకు సంతోషము వ్యక్తం చేశారు.

### రుణ పథకాలు వర్తించే యూనిట్లు

ముస్లింలకు రుణ పథకాలు వర్తించే యూనిట్లను గుల్జార్ భాష వివరించారు. కిరాణా,పాన్,చికెన్ మటన్,పండ్ల దుకాణాలు, కూరగాయల అమ్మకం, ఎలక్ట్రికల్ మరమ్మత్తులు, సైకిల్ షాపులు, ఏసీ,ఫ్రిడ్జ్ మరమ్మత్తు ఆటోమొబైల్స్ స్పేర్ పార్ట్స్ బ్యాటరీ సర్వీసింగ్ అండ్ సేల్స్. చెప్పుల షాపులు. ఆటోమొబైల్. సెక్టారు ట్రాన్స్పోర్ట్ సెక్టార్ ఫ్యాబ్రికేషన్ కు సంబంధించిన అన్ని యూనిట్లు, ఆటోమొబైల్ యూనిట్లు జనరిక్ మెడికల్ షాపులు ఫిట్నెస్ సెంటర్లు, ఫ్యాషన్ డిజైనింగ్ టైలరింగ్ బొటిక్, ఈవెంట్ మేనేజ్మెంట్ మరియు ఫిజియోథెరపీ శిక్షణ తదితర యూనిట్లు ఉన్నాయన్నారు. మైనారిటీలకు అండగా నిలిచేందుకు ప్రత్యేకంగా శ్రద్ధ చూపుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఈ సందర్భంగా మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి తరపున గుల్జార్ భాష ధన్యవాదాలు తెలియజేశారు.

## బీజేపీ అధ్యక్షులను కలిసిన బద్వేలు నాయకులు



బద్వేలు అర్బన్, జనవరి 22 , (ప్రభాతవార్త ):

ఇటీవల నూతనంగా ఎన్నికైన కడపపట్టణ బీజేపీ నూతన అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి మరియు అన్నమయ్య జిల్లా బీజేపీ నూతన అధ్యక్షులు సాయిలోకేష్లను బుధవారం బద్వేలు బీజేపీ పట్టణశాఖ అధ్యక్షులు దర్శిశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్, సీనియర్ నాయకులు కుప్పాల నరసింహులు, కటారు రామయ్యలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సమర్థులైన వీరిద్దరిని బీజేపీ అధిష్టాన వర్గం ఎంపిక చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.గతంలో కూడా ఈ ఇరువురు బీజేపీకి అనేక సేవలందించారని వారి సేవలకు గుర్తుగా పార్టీలో సముచితస్థానం కల్పించడం అభినందనీయం, కష్టపడే వారికి పార్టీలో ఎప్పటికీ గుర్తింపు ఉంటుందనేదానికి ఇదొకనిదర్శనమన్నారు. అనంతరం నూతన అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లాలో పార్టీని అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి తమ శక్తిమేర కృషిచేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## పింఛన్ల పంపిణీపై అధికారుల విచారణ

కలికిరి, జనవరి 22, ప్రభాతవార్త:



ప్రభుత్వం వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పంపిణీ చేస్తున్న పింఛన్లపై సచివాలయ ఉద్యోగులు లంచం తీసుకుంటున్నారంటూ మేడికుర్తి పంచాయతీ కొమ్మేపల్లెకు చెందిన మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై గ్రామంలో పర్యటించి విచారణ జరపాలని జిల్లా కలెక్టర్ ఎంపీడీవో భానుమూర్తిరావును ఆదేశించారు. ఈ సందర్భంగా బుధవారం ఎంపీడీవో భానుమూర్తి మేడికుర్తి పంచాయతీలో ఇంటింటికి వెళ్లి పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులను విచారించారు. కానీ పింఛన్లు తీసుకుంటున్న లబ్ధిదారులు ఎవరూ సచివాలయ ఉద్యోగులు పింఛన్ల పంపిణీ సమయంలో తమ వద్ద డబ్బులు వసూలు చేయలేదని పింఛన్ల పంపిణీకి లంచాలు ఇవ్వాలని ఎవరూ డిమాండ్ చేయలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడికుర్తి పంచాయతీ కార్యదర్శి మయూరి తదితరులు పాల్గొన్నారు.

## మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి



దువ్వూరు, జనవరి 22, ప్రభాతవార్త:

రైతులు రబీ సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి అన్నారు. బుధవారం నీలాపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. పురుగు మందుల వాడకం, తెగుళ్ల నివారణ వంటి పద్ధతుల గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో పెట్టుబడి లేని బహుళ పంటల రకాలను గురించి అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రవి, చంద్రమ్మ, సమీరా తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల మందపై కుక్కలు దాడి

### 30గొర్రెలు మృతి

దువ్వూరు, జనవరి 22, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులో జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద గల పుట్టా ఓబులేసుకు చెందిన గొర్రెల మందపై మంగళవారం రాత్రి గ్రామంలోని కుక్కలు దాడి చేశాయి. దీంతో గొర్రెల మందలోని సుమారు 30గొర్రెలు మృతి చెందాయి. కుక్కలు దాడి చేయడంతో గొర్రెలు చల్లా చెదురు అయి అక్కడికక్కడే మరణించాయి. కుక్కల దాడిలో మరణించిన గొర్రెలను పశువైద్యాధికారి రవీంద్రారెడ్డి పరిశీలించారు. అలాగే గొర్రెలు చనిపోవడంతో సుమారు 2లక్షల రూపాయలు నష్టపోయానని తనను ప్రభుత్వం ఆదుకోవాలని ఓబులేసు కోరారు.



## కన్నుల పండువగా శ్రీకనకదుర్గాదేవి ఆలయ వార్షిక ఉత్సవాలు

బద్వేలు, జనవరి 22, ప్రభాతవార్త:



పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో వెలసివున్న కనకదుర్గా అమ్మవారి ఆలయ 20వ వార్షిక ఉత్సవాలలో భాగంగా 24 వ తేదీ శుక్రవారం ఉదయం చండీ హోమము నిర్వహించనున్నట్లు బుధవారం ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ, అనంతరం సాయంకాలం శ్రీ దుర్గా మాతకు పుష్పయాగం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సాయంత్రం 7.30 గంటలకు అల్పాహార విందు కలదని తెలిపారు.

## యాచకునికి అంత్యక్రియలు



ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 22 ప్రభాతవార్త :

ఎర్రగుంట్ల రోడ్డులోని అయ్యప్ప స్వామి గుడి సమీపంలో కె.రఫీ(47) అనే వ్యక్తి మరణించగా ఆ మృతదేహాన్ని ఎవరు పట్టించుకోకపోవడంతో అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు లేకపోవడంతో అక్కడి స్థానికులు ఫోన్ ద్వారా మేఐహెల్ప్యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహాన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి బుధవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్,వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, సెక్రటరీ నరేంద్ర,వైస్ ప్రెసిడెంట్ బాలు,కృప అగ్ని శారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టీ వెంకటలక్షుమ్మ ,సుమన్ బాబు,శ్రీరామ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



చిట్వేలి, జనవరి 22, ప్రభాతవార్త:

మండల వ్యాప్తంగా జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 20 నుంచి 31 వరకు11 రోజులు పాటు నిర్వహించే ఉచిత పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యురాలు డాక్టర్ భువనేశ్వరి తెలిపారు. బుధవారం నక్కలపల్లి పంచాయతీలో 150 దూడలకు, 300 పశువులు ఆవులకు మరియు 600 మేకలకు, గొర్రెలకు నట్టల నివారణ మందును త్రాపించామన్నారు. 20 గర్భ కోస చికిత్సలను నిర్వహించినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామసుబ్బమ్మ, చంద్రమోహన్, సచివాలయ పశుసంవర్ధక శాఖ సహాయకులు అరవింద్, ప్రితాన్సి, బాల ఓబయ్య, బాలాజీ, గోవర్ధన్ నాయక్ మరియు గోపాలమిత్ర శివప్రసాద్, పాడి రైతులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రత మసోత్సవాలపై విద్యార్థులకు అవగాహన



బద్వేలు, జనవరి 22 ప్రభాతవార్త

బ్రహ్మంగారిమఠం మండలంలోని పి.సి. పల్లె పాఠశాలలో బుధవారం 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై బద్వేలు ఎం వీ ఐ శేఖర్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మైనర్ పిల్లలు వాహనాలు నడప రాదని, అలా ఇచ్చి వారు రోడ్డు ప్రమాదాలకు గురైతే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ వాహనాలకు సంబంధించిన పత్రాలను ఎప్పటికప్పుడు సరి చూసుకుంటూ ఉండాలన్నారు. మైనర్ పిల్లలకి చిన్న వయసులో వాహనాలు ఇస్తే అనేక రోడ్డు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ విషయాలను మీరు ఇంటికి వెళ్లి మీ తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీలో కూలీల సంఖ్య పెంచాలి

నిమ్మనపల్లె, జనవరి 22 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలంలో ఉపాధిహామీచే జరుగుతున్న పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని ఎంపిడిఓ పరమేశ్వర్రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన ఉపాధి హామీ సిబ్బంది సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యాలను ఉపాధిహామీ సిబ్బంది పూర్తి చేయాలని వలసలు వెళ్ళకుండా గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించాలని, ఎలాంటి యంత్రాలు ఉపయోగించరాదని ఎక్కడైనా యంత్రాల ద్వారా పనులు చేపడితే చర్యలు తప్పవని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ రమేష్, టెక్నికల్, పీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలన

కలికిరి, జనవరి 22, ప్రభాతవార్త:



మండలంలోని పంచాయతీలలో జడ్పీ పండ్స్ నిధులతో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వేణుగోపాల్రెడ్డి పర్యవేక్షణలో అభివృద్ధి పనులను బుధవారం చిత్తూరు జిల్లా విజిలెన్స్ అండ్ క్వాలిటీ డీఈ జయచంద్ర, కలికిరి మండలం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వేణుగోపాల్రెడ్డిలు పనులు తనిఖీ చేశారు. కలికిరి మండలంలో జడ్పీ నిధులతో సుమారు రూ.40లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఆ నిధుల ద్వారా మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ పాత హరిజనవాడలో నూతన బోరు ఏర్పాటు, మేడికుర్తి పంచాయతీ సన్యాసివారిపల్లెలో కొత్తబోరు, గుట్టపాలెంలో కొత్త బోరు, హరిజనవాడలో కొత్త బోరు, రంగనాథపురంలో కొత్త బోరు, పత్తేగడ పంచాయతీ కొటాల గ్రామంలో సుమారు రూ.10లక్షల వ్యయంతో డ్రైనేజీ నిర్మాణ పనులు, సుమారు రూ.20లక్షల వ్యయంతో జరుగుతున్న అభివృద్ధి పనులను బుధవారం చిత్తూరు జిల్లా విజిలెన్స్ అండ్ క్వాలిటీ డీఈ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈ జయచంద్ర మాట్లాడుతూ పనుల నిర్మాణంలో నాణ్యత పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణే భద్రత వారోత్సవాల లక్ష్యం

ప్రొద్దుటూరు రూరల్ : జనవరి 22 ప్రభాతవార్త :



రహదారి ప్రమాదాల నివారణే లక్ష్యంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆర్టీవో మురళీధర్ అన్నారు. 36వ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా బుధవారం రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీస్, ఆర్టీసీ వారు కలిసి సంయుక్తంగా ర్యాలీ నిర్వహించారు. రాజీవ్ సర్కిల్ నుండి పుట్టపర్తి సర్కిల్ వరకు సాగిన ఈ ర్యాలీలో ఆర్టీవో మురళీధర్ మాట్లాడుతూ వాహనదారులు డ్రైవింగ్ చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, ట్రిపుల్ రైడింగ్,, మద్యం సేవించి వాహనాలు నడపడం చాలా ప్రమాదకరమని ఆయన అన్నారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను రవాణా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. అంతేకాక ఆటో డ్రైవర్లు పాఠశాల విద్యార్థులను తమ వాహనాలలో ఎక్కించుకుంటున్నారని, అలా ఎక్కించుకోవడం చట్టవిరుద్ధమన్నారు. ఇలాంటి వాహనాలు తమ తనిఖీలలో పట్టుబడితే భారీగా జరిమానాలు విధిస్తామని ఆయన హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడంతోపాటు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ సి దేవ కిరణ్ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ,సీట్ బెల్ట్ లేకుండా వాహనాలు నడప రాదని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని ఆయన సూచించారు. తమ తనిఖీల్లో మైనర్ పిల్లలు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే పిల్లలతో పాటు తల్లిదండ్రులకు కూడా కౌన్సిలింగ్ ఇవ్వవలసి ఉంటుందని, ఇదే తప్పు రెండోసారి చేస్తే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. వీటి గురించి త్వరలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నామని ఆయన చెప్పారు. ఆర్టీసీ డిఎం మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాన్ని జాగ్రత్తగా నడపడంతో పాటు తమ పక్కన వచ్చే వాహనాలను కూడా గమనిస్తూ వెళ్లాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. ప్రజల భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహిస్తోందని ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా రహదారి నిబంధనలను పాటించి ప్రమాదాల నివారణకు తమ వంతు తోడ్పాటు అందించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రవీంద్ర నాయక్, హేమంత్ కుమార్, నారాయణ నాయక్, శ్రీనివాసులు రెడ్డి, ట్రాఫిక్ పోలీసులు, సిబిఐటి, వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్తో హడలుతున్న మందు బాబులు

కలికిరి, జనవరి 22, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు కలికిరి సీఐ రెడ్డిశేఖర్రెడ్డి తన సిబ్బందితో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్పై ప్రత్యేక దాడులు నిర్వహిస్తుండడంతో మండల కేంద్రంలో మద్యం బాబుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని తద్వారా ఘర్షణలు జరుగుతున్నాయని అదే విధంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో జిల్లా ఎస్పీ స్పందించి నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్పై కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. దీంతో కలికిరి సీఐ తన సిబ్బందితో దాడులు నిర్వహిస్తున్నారు. దీంతో మందుబాబులు అప్రమత్తమై బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అలాగే వాహనాలు పడకుండా జాగ్రత్త పడుతున్నారు. దీంతో మండలంలో రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయి. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## హిట్అండ్రన్ కేసులలో పరిహారం చెల్లింపుపై మానిటరింగ్ సమావేశం

జమ్మలమడుగు, జనవరి 22, ప్రభాతవార్త:

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.శ్రీదేవి, సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబాఫకృద్దీన్లు కడప కోర్టు కాంపౌండ్లో గల న్యాయ సేవా సదన్ నందు హిట్ అండ్ రన్ కేసులలో పరిహారం చెల్లింపు తదితర అంశాలపై జిల్లా లెవెల్ అధికారుల మానిటరింగ్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజంపేట అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మనోజ్ హెగ్డే, డీటీసీ డీఎస్పీ కరీం, కడప జిల్లా రెవెన్యూ అధికారి, కడప రెవెన్యూ డివిజనల్ అధికారి, మదనపల్లి తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లను తనిఖీ చేసిన వైద్యబృందం



దువ్వూరు, జనవరి 22, ప్రభాతవార్త:

మండల పరిధిలో మంచానికే పరిమితమైన పింఛన్లకు సంబంధించిన వ్యక్తులను రిమ్స్ వైద్య బృందం బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో 23 మంది దివ్యాంగులకు నెలకు రూ.15వేల చొప్పున పింఛన్ ఇస్తున్నారు. వారు నడవలేని స్థితిలో ఉన్నారా లేదా ఆరోగ్య పరంగా ఎలా ఉన్నారా అనే విశయాలపై రిమ్స్ వైద్య బృందం మహేంద్రా రెడ్డి, ఉజ్వల, వైద్యాధికారి సురేష్ బాబు తదితరులు పరిశీలించారు. తుది నివేదికను జిల్లా అధికారులకు అందజేస్తామన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

దువ్వూరు, జనవరి 22, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరు బైపాస్లో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 25సంవత్సరాల యువకుడు మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. దువ్వూరు బైపాస్లో జాతీయ రహదారిపై కర్నూలు నుండి కడపకు పోవు ట్యాంకర్ బైపాస్ వద్ద గుర్తు తెలియని యువకున్ని ఢీకొంది. దీంతో యువకుడు అక్కడికక్కడే మరణించాడు. ఇతను ఎరుపు రంగు గల చొక్కా, స్కై బ్లూ టౌజర్ ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. వీఆర్వో జొహరుద్దీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినోద్కుమార్ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో మిడ్డేమీల్స్ తనిఖీ

సిద్ధవటం జనవరి22 ప్రభాతవార్త:

మండలంలోని బాకరాపేట జిల్లా పరిషత్ హై స్కూల్ లో బుధవారం మిడ్ డే మిల్స్ తనిఖీలు చేపట్టి రికార్డ్స్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా డిస్టిక్ రిసోర్సెస్ పర్సన్ ఆర్ వి రమణ మాట్లాడుతూ రాష్ట్ర ఎడ్యుకేషన్ సర్వ శిక్షణ అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాలతో మిడ్ డే మీల్స్ తనిఖీలు చేపట్టామని మిడ్ డే మీల్స్ నాణ్యత లోపాలు స్టోర్ రూమ్ రికార్డు పరిశీలించామని ఈ తనిఖీలు ఇంకా 10 రోజులు మండలంలో ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతాయని తుది నివేదిక ఉన్నతాధికారులకు పంపిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డిఆర్పి, శివకుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నేడు నల్లంవారిపల్లె సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే

నిమ్మనపల్లె, జనవరి 22 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలం తవళం పంచాయితీ నల్లవారిపల్లె టిడిపి నాయకులు కొండవంకచెరువు అధ్యక్షులు పుంగనూరు రెడ్డప్ప ఆహ్వానం మేరకు గురువారం సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే పాల్గొంటారని మండల టిడిపి నాయకులు కూడా ఈకార్యక్రమంలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి ఆరవ వార్షికోత్సవం

పులివెందుల రూరల్, జనవరి 22, ప్రభాతవార్త :



పులివెందులలోని కదిరి రోడ్డులో కొలువైయున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ ఆరవ వార్షికోత్సవ వేడుక ఆలయ నిర్వాహకులు షరీఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయాస్తమాన ఆలయంలో గణపతి పూజ, నవగ్రహ పూజ, కలిశారాధన, అభయాంజనేయ స్వామికి పంచామృత అభిషేకం, సహస్రనామార్చన తదితర పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిస్తూ అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉత్సవ విగ్రహం తో ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు షరీఫ్ మాట్లాడుతూ అభయ ఆంజనేయ స్వామి ఆరవ వార్షికోత్సవం భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. అన్నదాన కార్యక్రమ దాత బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి.వి. ఎస్ ఆర్ సుబ్బారెడ్డి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమాలకు ముఖ్యదాతగా నిలిచి భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని కొనియాడారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద తీర్థ కార్యక్రమాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను సత్కరించిన జిల్లా సెక్రటరీ నాగేశ్వర్ రావు



బద్వేలు, జనవరి 22, ప్రభాతవార్త

వై.యస్.ఆర్.సి.పి జిల్లా సెక్రటరీగా నూతనంగా ఎన్నికైన శ్రీ నాగేశ్వర్ రావు బుధవారం నియోజక వర్గ శాసన సభ్యురాలు డా.దాసరి సుధను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ ఇచ్చే ఆదేశాలు పాటిస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ తిరిగి పార్టీ అధికారం లోకి వచ్చే విధంగా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ శ్రీ రాజగోపాల్ రెడ్డి,మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు సుందర రామిరెడ్డి, వైస్ చైర్మన్ సాయి కృష్ణ,పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాములు, మున్సిపల్ జె.సి.యస్ కన్వీనర్ యద్దా రెడ్డి, కౌన్సిలర్స్ సత్యం, ఆయా వార్డు ఇన్చార్జి లు పాల్గొన్నారు.

## కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని కర్నూల్లో ఏర్పాటు చేయాలి

వేంపల్లె, జనవరి 22, ప్రభాతవార్త :

ఆంధ్ర ప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం లో,సెక్షన్ 85,సబ్ సెక్షన్ (1),(2) ప్రకారం రాష్ట్ర విభజన జరిగిన 60 రోజుల్లోపు కేంద్ర ప్రభుత్వం గోదావరీ నదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని తెలంగాణాలో, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఆంధ్ర ప్రదేశ్ లో ఏర్పాటు చేయాలని ఏపీసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లిలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దురదృష్ట వశాత్తూ 10 సంవత్సరాల 7 నెలలు అయినప్పటికీ కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయం ఆంధ్ర ప్రదేశ్ కు రాకుండా తెలంగాణాలోని హైదరాబాద్లోనే వుందన్నారు. కృష్ణా నది మీద వున్న ప్రధాన ప్రాజెక్టులలో ఎక్కువ భాగం రాయలసీమలోని శ్రీశైలం జలాశయం ఆధారంగా వున్నాయని, తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీ నీవా, వెలుగొండ, కల్వకుర్తి, ఎస్ఆర్బీసి, శ్రీశైలం కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలు ఇవన్నీ కూడా శ్రీశైలం జలాశయం ఆధారంగా వున్నాయన్నారు. కాబట్టి బోర్డు కార్యాలయాన్ని రాయలసీమ లో ఏర్పాటు చేయడం సమంజసం, న్యాయం అన్నారు. కానీ దురదృష్ట వశాత్తూ ఈ కార్యాలయాన్ని విజయవాడలో ఏర్పాటు చేయాలని చంద్రబాబు, విశాఖలో ఏర్పాటు చేయాలని జగన్ బోర్డుకు లేఖలు వ్రాయడం గర్హనీయం అన్నారు. మంగళవారం హైదరాబాద్లో జరిగిన బోర్డు సమావేశంలో బోర్డు కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్లోని విజయవాడకు తరలించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. కాబట్టి కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని రాయలసీమ లోని కర్నూల్ లో ఏర్పాటు చేసేటట్లు బోర్డు,రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేస్తోంది.


## పాస్బుక్ పోయినది

మైదుకూరు మం, వనిపెంట పొలం సర్వే నెం.1195 ఖాతా నెం. 311 నా పట్టాదారు పాస్ బుక్కు పోయినది. దొరికినచో ఈ అడ్రస్కు అందజేయగలరు. మూలెరాజువారి శీమ జయరామిరెడ్డి S/o నారాయణరెడ్డి ఇం.నెం.7/754 YMR కాలిని, ప్రొద్దుటూరు, సెల్:9063653235.

# నెల రోజుల్లో సమస్య పరిష్కారం కాకపోతే ప్రజా ఉద్యమం తప్పదు

మదనపల్లి క్రైమ్, జనవరి 22 ప్రభాతవార్త.

ప్రభుత్వ ఆసుపత్రి ప్రవేటికరణ కాకుండా కాపాడుకోవటం కోసం సిపిఎం చేపట్టిన సామూహిక దీక్షలకు విశేష స్పందన లభించింది. రెండో రోజు బుధ వారం దీక్షలకు వైకాపా, కాంగ్రెస్, విసికె పార్టీలు, సీఐటీయూ, ఐటీయూసీ, ఉపాధ్యాయ సంఘం, అంగన్వాడీ యూనియన్, దళిత సంఘర్షణ సమితి, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘ (ఐద్వా), వాల్మీకి సంఘం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఆర్టీసీ బస్టాండ్ ఆటో స్టాండ్ యూనియన్ తదితర సంఘాలు మద్దతు ప్రకటించాయి. అలాగే దీక్ష శిబిరాన్ని మదనపల్లి శాసన సభ్యులు షాజహాన్ బాషా సందర్శించి, సిపిఎం నాయకులకు పూలమాల వేసి అభినందించారు. అనంతరం షాజహాన్ బాషా మాట్లాడుతూ మదనపల్లి చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు మెరుగైన సేవలు అందించిన ప్రభుత్వ ఆసుపత్రిని ప్రయివేట్ పరం కానివ్వం అన్నారు. తిరుపతిలో ఉన్న స్విమ్ హాస్పిటల్ కంటే ఎక్కువగా మదనపల్లి హాస్పిటల్‌లోనే ఔట్ పేషంట్లు వస్తున్నారని, ప్రతి రోజు 20, 30 శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయన్నారు. అంతటి ఘన చరిత్ర కలిగిన మదనపల్లి ఆసుపత్రి కోల్పోతే చరిత్ర క్షమించదని, కాపాడుకోవడంలో తానే ముందుంటానన్నారు. నెల రోజుల్లో ఆసుపత్రిలో ఖాళీ పోస్టులను భర్తీ చేపించే భాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.

**మదనపల్లికి జిల్లా ఆసుపత్రి తెచ్చిన ఘనత వైసీపీదే**

మదనపల్లి ప్రజల ఆకాంక్ష మేరకు మదనపల్లికి జిల్లా ఆసుపత్రిని తెచ్చిన ఘనత వైకాపాదే నని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఈసార్ అహ్మద్ తెలిపారు. జిల్లా ఆసుపత్రి, మెడికల్ కాలేజీ ప్రవేట్ పరం చెయ్యడం దుర్మార్గం అన్నారు. మెడికల్ కాలేజీ, ఆసుపత్రి ని రాజకీయాలకు అతీతం




గా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఆసుపత్రి కాపాడుకోవడానికి సిపిఎం పార్టీ తీసుకున్న చొరవను ఆయన అభినందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలు కార్పొరేట్ సంస్థలకు దారదత్తం చేసే బీజేపీతో దోస్తీ చేస్తున్న తెలుగుదేశం అదే దారిలో ఉండటం సిగ్గు చేటు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రజల హక్కు అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి రక్షణ కోసం కలిసి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా హామీ మేరకు నెల రోజుల్లో ఆసుపత్రిలో ఖాళీగా వున్న సిబ్బంది పోస్టులు భర్తీ చెయ్యాలని, నర్సింగ్ సిబ్బంది కౌన్సిలింగ్ రద్దు చెయ్యాలని కోరారు. అప్పటి వరకు సామూహిక దీక్షలు విరామిస్తున్నామని, ఉద్యమం తాత్కాలిక విరామం ప్రకటించారు. నెల రోజుల్లో సమస్య పరిష్కారం కాకపోతే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హరిశర్మ, నాగరాజు, ప్రభాకర్ రెడ్డి, కృష్ణమూర్తి, నరసింహులు, ఉత్తన్న, ఆంజప్ప వివిధ పార్టీల, ప్రజా సంఘాలు నాయకులు, పాల్గొన్నారు.

# బాలికలు ఆరోగ్య సూత్రాలు తప్పక పాటించాలి



లక్కిరెడ్డిపల్లి : జనవరి 22 ప్రభాతవార్త

బాలికలు ఆరోగ్య సూత్రాలు తప్పనిసరిగా పాటించాలని ఎంఈఓ చక్రే నాయక్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక జడ్పీ బాలికల పాఠశాలలో కొనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి రక్త నమూనాలను సేకరించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓ చక్రే నాయక్ మాట్లాడుతూ పాఠశాలకు వచ్చే ముందు స్నానాలు ఆచరించి పరిశుభ్రతను పాటించాలన్నారు. ప్రతిరోజు ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రం చేసుకుని భోజనం చేయాలన్నారు. ఆరోగ్యకరంగా ఉండాలంటే ఆరోగ్య సూత్రాలు పాటించాలని బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రవణమ్మ, హెల్త్ సూపర్వైజర్ మణి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజంపేట పార్లమెంట్ బిజెపి జిల్లా అధ్యక్షులుగా 2వ మారు ఎన్నికైన సాయి లోకేష్



రాజంపేట, జనవరి 22 ప్రభాతవార్త :

రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షులుగా రెండో సారి సాయి లోకేష్ ఎన్నికయ్యారు. పార్లమెంట్ పరిధిలోని మదనపల్లిలో జరిగిన సమావేశంలో సాయి లోకేష్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సాయి లోకేష్‌ను పార్లమెంట్ పరిధిలోని బిజెపి నేతలు కార్యకర్తలు కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, జిల్లా కార్యదర్శి సమ్మెట నరేంద్ర రాజు,మండల అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, భాను ప్రకాష్ రాజు, చుక్క శ్రీను, రమణ,అనంత రాజు, రమణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# 25న గంగమ్మ జాతర వేలం పాట

లక్కిరెడ్డిపల్లి : జనవరి 22, ప్రభాతవార్త

ఫిబ్రవరి నెల 28 మార్చి 1, 2 తేదీలలో జరగబోవు గంగమ్మ జాతర రోజున తలనీలాలు సేకరించు హక్కు, విడిదినాల కొబ్బరికాయలు పూజా సామాగ్రి విక్రయించు హక్కు, షామియానా సప్లయర్స్ కొరకు ఈనెల 25న గంగమ్మ జాతరలో బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాసులు తెలిపారు. వేలంలో పాల్గొనేవారు శనివారం ఉదయం 10 గంటలకు గంగమ్మ దేవస్థానం నందు హాజరు కావాలన్నారు. వేలంపాటకు ముందు తలనీలాలకు 50 వేల రూపాయలు, టోల్గేట్, టెంకాయలు పూజా సామాగ్రి, షామియాను వేలం పాటలో పాల్గొనేవారు 30000 డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొనాలన్నారు. వేలంపాట దక్కించుకున్న వెంటనే సగం డబ్బు చెల్లించాలన్నారు. మిగిలిన డబ్బులను పది రోజుల్లోపు చెల్లించాలని ఆలయ ఈవో శ్రీనివాసులు పేర్కొన్నారు.

# హుండీ ఆదాయం 6,51,240

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 22, ప్రభాతవార్త :

స్థానిక రామేశ్వరం లోని శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానం మరియు శ్రీ కాశీ అన్నపూర్ణ దేవి సమేత శ్రీ హనుమత్ లింగేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం గడిచిన 18 నెలలకు రెండు దేవాలయాలు హుండీలను లెక్కించగా మొత్తం 6,51,240/.రూపాయలు రాబడి వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీధర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, దేవస్థానం పాలక మండలి ఛైర్మన్ రాజారెడ్డి, సభ్యులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



# కుష్టు వ్యాధి నివారణకు కృషి చేద్దాం



గాలివీడు, జనవరి 22(ప్రభాతవార్త):

కుష్టు వ్యాధి ప్రమాదకరమైనదని దాని నివారణకు అందరం కృషి చేద్దామని ఎంపీహెచ్ఓ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆయన బుధవారం వైద్య బృందంతో కలిసి స్థానిక సరస్వతి విద్యానికేతన్ హైస్కూల్లో కుష్టు వ్యాధి నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి సోకిన వ్యక్తులకు స్పర్శ లేని మచ్చ, ముఖము, చెవులు, వీపు మీద నొప్పి లేని బుడెపెలు ఉంటాయన్నారు. కనురెప్పలు, కనుబొమ్మల వెంట్రుకలు రాలిపోవుట, కాళ్లు, చేతులు తిమ్మర్లు, వాపులు వంటి లక్షణాలు ఉంటాయన్నారు. పై లక్షణాలు ఉన్న వారు వెంటనే స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి చికిత్స చేయించుకోవాలని పేర్కొన్నారు. వ్యాధిని బట్టి తగిన మోతాదులు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పశువైద్య శిబిరం

సుండుపల్లి, జనవరి22,ప్రభాతవార్త:



పశు సంవర్ధక శాఖ సుండుపల్లి మండలంలో పెద్దినేనికాల్వ పంచాయతీ లో చేరుకువండ్లపల్లి, బూదిడేటిపల్లి,గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరాలు ఎర్పాటు చేసి 97 పశువులకు ప్రధమ చికిత్స, 6 గర్భకోశా సమస్య గల పశువులకు, 4 పశువులకు కృత్రిమ గర్భ ధారణ, 5 పశువులకు సూలు పరీక్ష, 12 పశువులకు 18దూడలకు 985గొర్రెలకు మేకలకు నట్టాలనివారణ మందులు, 215 గొర్రెలకు పారుదు వ్యాధికి వాక్సిన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ డా ఎస్ వెంకట రావ్ విజయవాడ డిస్ట్రిక్ట్ అనిమల్స్ హస్బెండరీ ఆఫీసర్ డా కె. గుణ శేఖర్ పిళ్లే అన్నమయ్య జిల్లా, డిప్యూటీ డైరెక్టర్ డా డి.మాలకొండయ్య రాయచోటి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ లోకేష్ రాయచోటి, డా కె. విజయ కుమార్ సహాయ సంచలకులు, డా రవి కుమార్ నారే , డా వెంకటేశ్వర రెడ్డి, టి సుండుపల్లి, సుండుపల్లి పశు సంవర్ధక శాఖ సిబ్బంది, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

# సభభవనంలో సర్వసభ్య సమావేశాలు

ముద్దనూరు జనవరి 22 ప్రభాతవార్త




మండల ప్రజా పరిషత్ సభా భవనములో బుధవారం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశము నిర్వహించారు. ఉపాధ్యక్షురాలు వెన్నపూస పుష్పలత అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో ప్రభుత్వంలో జరిగిన వివిధ అభివృద్ధి పనులపైన అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో హాజరై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, మండలస్థాయి అధికారులు, ఏఎస్ఐ, కార్యదర్శులు హాజరైనారు.

# గోకులాలు రైతులకు వరం



పీలేరు, జనవరి 22 ప్రభాతవార్తః

పాడిపరిశ్రమ అభివద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన గోకులాల నిర్మాణాలు పాడి రైతులకు వరమని సింగిల్ విండో మాజీ ఛైర్మన్ యల్లెల రెడ్డప్ప రెడ్డి అన్నారు. బుధవారం పీలేరు మండల వ్యాప్తంగా నిర్మాణాలు పూర్తిచేసుకున్న గోకులాలను ప్రారంభించారు. ఈసందర్భంగా కాకులారంపల్లెలో జరిగిన ఈకార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు ఈగోకులాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఉన్నత లక్ష్యంతో చేపట్టిన ఈ గోకుల నిర్మాణాలు పాడిరైతులు పాడిపరిశ్రమ అభివద్ధికి వినియోగించుకోవాలన్నారు. పాడిపరిశ్రమ అభివద్ధిచెందితే కుటుంబ పోషణకు భయం ఉండదన్నారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న గోకులాల నిర్మాణాలు సకాలంలో పూర్తిచేసినట్లయితే ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి సహకారంతో శాఖాపరమైన బిల్లులు మంజూరు కావడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

# అనాధ మహిళను ఆదుకోండి

మదనపల్లె, జనవరి 22 ప్రభాతవార్త :



సిటిఎం రోడ్డు దేవతానగర్‌వద్ద రోడ్డు పక్కన బిక్కు బిక్కు మంటూ ఉన్న అనాధ వృద్ధ మహిళను ఆదుకోవాలంటూ పలువురు కోరుతున్నారు. గత కొన్నాళ్ళుగా రోడ్డు పక్కనే ఉంటూ చలి తీవ్రతకు ఇబ్బందులు పడుతున్న గుర్తు తెలియని వృద్ధ మహిళను స్వచ్ఛందసంస్థలు ముందుకు వచ్చి ఆదుకోవాలని రోడ్డుపై వెళ్ళే వాహనదారులు, పాదచారులు కోరుతున్నారు. రోడ్డు పక్కన ఉన్న వృద్ధ మహిళలను చూసే ప్రతి ఒక్కరూ చలించిపోతూ అయ్యోపాపం అంటూ చెబుతున్నారు. పట్టణంలోని ప్రజాసంఘాలు, స్వచ్ఛందసంస్థల యాజమాన్యాలు వృద్ధ మహిళలను ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరుతున్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ర్యాలీ




రాయచోటి జనవరి 22 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా రాయచోటిలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ పోలీసులు విద్యార్థులతో కలిసి ట్రాఫిక్ నిబంధనల అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డీఎస్పీ కృష్ణమోహన్ జెండా ఊపి ప్రారంభించారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని నినదిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి కృష్ణమోహన్తో పాటు ట్రాఫిక్ సీఐ విశ్వనాథరెడ్డి రాయచోటి అర్బన్ సీఐ చంద్రశేఖర్ ఎస్సైలు నరసింహారెడ్డి, జహీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

# అభి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

యర్రగుంట్ల జనవరి 22 ప్రభాతవార్త



అభిట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధుడికి అంత్యక్రియలు ఎర్రగుంట్ల మండలం, తిప్పలూరుగ్రామంలో ఎద్దుల పెద్ద శేషమ్మ వృద్ధాశ్రమంలో గత ఆరు నెలల నుంచి అనాధ ఆశ్రమంలో ఉంటూ జీవనం కొనసాగిస్తూ ఉండేవాడు. వృద్ధుడు సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని ఆశ్రమం నిర్వాహకుడు నాగేంద్ర అభి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కు డాక్టర్ ఎన్ విజయ బాబుకు విషయం తెలుపగా అక్కడికి వెళ్లి సాంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు. ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ ఎన్ విజయ్ బాబు, నాగేంద్ర ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధలను అభాగ్యులను ఆదరించడం అన్నం పెట్టడం మరియు అంత్యక్రియలు చేయటం మహా పుణ్యకార్యం అన్నారు, అలాగే ఎవరు లేకుండా మరణించిన వారికి మేమున్నామంటూ అనాధగా కాకుండా సంప్రదాయపద్ధంగా అంత్యక్రియలు నిర్వహిస్తున్నామన్నారు, ఎన్ని కష్టాలొచ్చినా ఎదుర్కొంటూ మానవత్వం కలిగిన మాకు దైవానుగ్రహంతోనే కార్యక్రమాలన్నీ ట్రస్ట్ ద్వారా చేస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో సురేంద్ర, బట్టల పుల్లయ్య ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి రీ సర్వే

పీలేరు,జనవరి22 ప్రభాతవార్తః

పీలేరు మండలంలో 23వ తేదీన జరిగే రీసర్వే ని రైతులు సద్వినియోగం చేసుకుని భూసమస్యలు పరిష్కరించుకోవాలని తహశీల్దారు భీమేశ్వరరావు బుధవారం తెలిపారు. పీలేరు మండలం వేపులబైలు పంచాయతీలో చేపడుతున్న రీసర్వేకి రైతులకు నోటీసులు జారీచేస్తామని సంబంధిత దస్త్రాలతో భూముల వద్దకు వచ్చి రీసర్వేకి సహకరించాలన్నారు. రైతులు సంబందిత హక్కు పత్రాలు, ఆధార్‌కార్డులు, జత ఫోటోలతో హాజరై రీ సర్వే సిబ్బందికి సహకరించాలని ఆయన తెలిపారు.

# హెల్పింగ్‌మైండ్స్‌చే దివ్యాంగునికి ట్రైసైకిల్ పంపిణీ



మదనపల్లె, జనవరి 22 ప్రభాతవార్త :

హెల్పింగ్‌మైండ్స్ వ్యవస్థాపకులు అబూబక్కర్ సిద్దిక్ బుధవారం దివ్యాంగునికి ట్రైసైకిల్ పంపిణీ చేశారు. గాజులు రంగమ్మ 20వ వర్ధంతి సందర్భంగా సర్కార్‌తోపుకు చెందిన కదిరప్ప దివ్యాంగునికి హెల్పింగ్‌మైండ్స్ ద్వారా ట్రైసైకిల్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు మాట్లాడుతూ గత 11ఏళ్ళుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గాజుల రమేష్, రూప సహకారంతో ఈ ట్రైసైకిల్‌ను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌మైండ్స్ సభ్యులు కిరణ్, హర్ష, చైతు, సాంబ, చరణ్‌లు పాల్గొన్నారు.

# నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలి

వేంపల్లె, జనవరి 22, ప్రభాతవార్త :



విద్యాలయాలు విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించినప్పుడే ఆ విద్యకు సార్థకత ఉంటుందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. వేంపల్లి లోని శ్రీ వివేకానంద ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో తులసిరెడ్డి, రామకృష్ణ మఠం ఉపాధ్యక్షుడు సన్నివాసానంద స్వామి, ఎస్ఐ తిరుపాల్ నాయక్ లు పాల్గొన్నారు. తులసిరెడ్డి మాట్లాడుతూ అన్ని సంపదలోకెల్లా విద్యా సంపద గొప్పదని, నైతిక విలువలు లేని విద్య సమాజానికి ప్రమాదకరమని తెలిపారు. నైతిక విలువ లేని విద్య సప్త మహాపాతకమన్నారు. స్వామి వివేకానంద స్పూర్తితో కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి పాఠశాలను ప్రారంభించారన్నారు. పిల్లలకు బాల్యం నుంచే సేవగుణం కలిగే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సాహించాలని స్వామి సన్నివాసానంద ఉద్బవించారు. అలాగే చిన్నప్పటి నుండి అబద్దాలు చెప్పకుండా నిజాలు చెప్పే అలవాటును పిల్లలకు నేర్పాలని ఎస్ఐ తిరుపాల్ నాయక్ వెల్లడించారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కాంగ్రెస్ నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రమణ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పశు వైద్య శిబిరం

యర్రగుంట్ల జనవరి 22 ప్రభాతవార్త



ఎర్రగుంట్ల మండలం తిప్పలూరు గ్రామంలో బుధవారం పశు వైద్య శిబిరం పశు వైద్య అధికారులు నిర్వహించారు. పశువులకు వివిధ రకాల చికిత్సలు నిర్వహించి సంబంధిత సూదులు, నివారణ మందులు ఇచ్చామని పశు వైద్యులు తెలిపారు. గేదలకు ఎద సూదులు గర్భకోశ చికిత్సలు నిర్వహించామన్నారు. ఎర్రగుంట్ల ఏవి హెచ్అసిస్టెంట్ డైరెక్టర్ డా.మునెయ్యా, పొట్లదుర్తి వైద్యులు జ్యోతి, చిలమకూరు వైద్యులు మహేశ్వర్ రెడ్డి సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

# రికార్డులు పరిశీలించిన సీఈవో

కలకడ జనవరి 22 ప్రభాతవార్త ః



మండల కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయంలో చిత్తూరు సీఈవో రవికుమార్ నాయుడు రికార్డులను పరిశీలించినట్లు ఎంపీడీవో అబ్దుల్ రహీం పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయాన్ని సీఈవో సందర్శించి తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.అధికారులు సమయపాలన పాటించి విధులకు హాజరుకావాలని సూచించినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ విధి నిర్వహణలో బాధ్యత విధంగా పనులు నిర్వహించాలని తెలియజేశామన్నారు. ప్రతి ఒక్కరూ విధి విధానాలను దృష్టిలో ఉంచుకొని బాధ్యతాయంగా వ్యవహరించాలని తెలిపామన్నారు.అనంతరం కార్యాలయంలో రికార్డులను పరిశీలించి సిబ్బంది తీరును హాజరును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా జీఎస్డివో లక్ష్మీపతి, ఏపీవో చెన్నకేశవులు, హౌసింగ్ ఏఈ నాగమణి నాయక్,సీనియర్ అసిస్టెంట్ ప్రతాపరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మహబూబ్ బాషా, టైపిస్టు సాయి, కంప్యూటర్ ఆపరేటర్లు వెంకటేశ్వర, రమణమ్మ, ఎంపీడీవో కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.

# ముమ్మరంగా పీహెచ్సీ పెన్షన్ల తనిఖీ



తంబళ్లపల్లె జనవరి 22 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మండలం లో ప్రభుత్వ ఆదేశాల మేరకు పిహెచ్సి పెన్షన్లు తనిఖీ బుధవారం రెండో రోజు కొనసాగింది. తంబళ్లపల్లె, పరుసతోపు, గుండ్లపల్లి, ఎర్ర సానిపల్లె పంచాయతీలలో వైద్య నిపుణులు డాక్టర్ రామ్మోహన్, డాక్టర్ సునీల్ దత్, కోసువారిపల్లి మెడికల్ ఆఫీసర్ ముని కుమార్ లు పీహెచ్సీ పెన్షన్ దారులను విచారించి వారి ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు. ప్రతి ఒక్కరిని వారికి ఇచ్చిన సర్టిఫికెట్ల వికలాంగ పర్సంటేజీ పరిశీలించి నేడు లబ్ధిదారుడు ఉండే స్థితి పై కూలంకషంగా పరిశీలన జరుపుతున్నట్లు ఈ ఓ ఆర్ డి దిలీప్ కుమార్ నాయక్ తెలిపారు. ఆయన వెంట వైద్య సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ

రామసముద్రం, జనవరి 22 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో వాహనాలను ఎస్ఐ వెంకటసుబ్బయ్య వాహనాలను తనిఖీ నిర్వహించారు. బుధవారం ఏపి నుంచి కర్నాటకకు వెళ్ళే వాహనాలు కర్నాటక బార్డర్ నుంచి వచ్చే వాహనాలను తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు లేక వాహన యజమానిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. వాహనాల తనిఖీల్లో ఎస్ఐ వెంకటసుబ్బయ్య, హెడ్‌కానిస్టేబుల్ లోకేష్, శ్రీనివాసులు, వికోట, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కూటమి సర్కార్ కృషి అభినందనీయం

అట్లూరు జనవరి 22 ప్రభాత వార్త :



విశాఖ ఉక్కు కర్మాగారానికి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉందని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు మంచూరు సూర్యనారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా చరవాణిలో వార్త విలేకరులతో మాట్లాడుతూ విశాఖ ఉక్కు అభివృద్ధి కోసం కేంద్ర ప్రభు త్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11440 కోట్ల ప్యాకేజీని ప్రకటించడం, ప్రైవేటీకరణ ప్రసక్తే లేదని స్పష్టం అయింది. రెండేళ్లలో విశాఖ ఉక్కు దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడతామని ప్రకటించడంతో రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, రాష్ట్రంలో కూటమి సర్కార్ కేంద్ర ప్రభుత్వం సహకారంతో ప్యాకేజీ ప్రకటన చేయడం విజయం సాధించడమే నని మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు.

# దారిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

లక్కిరెడ్డిపల్లి : జనవరి 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని కర్నూతల గ్రామ పంచాయతీ అగ్రహారం సమీపంలోని దారిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు అన్నారు. బుధవారం సిపిఐ బృందం ఆక్రమణకు గురైన దారిని రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేనెంబర్ 172 లో గత 100 సంవత్సరాలుగా మినహాయింపు దారిగా ఉన్న స్థలాన్ని భూ కబ్జాదారులు ఆక్రమించి రైతులకు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారు. అదేవిధంగా చెన్నకేశవ స్వామి మాన్యం భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని అటువైపు దాదాపు 150 ఎకరాల పొలం ఉన్న రైతుకు పోవడానికి వీలు లేకపోవడంతో ఉన్న మొత్తం భూమిని సాగు చేయకుండా వదిలేశారు. ఈ దారి సమస్యపై దాదాపు 2022 నుండి అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆఫీసులో నాటి స్పందన కార్యక్రమంలో పదుల సార్లు వినతులిచ్చినప్పటికి స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దాదాపు నాలుగైదు వందల మంది రైతుల పొలాలకు మరియు అటువైపు వెళ్లే పల్లెలకు దారిని ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి టీవీ సుదర్శన్, సిపిఐ మండల నాయకులు జగదీష్, హరి, రైతులు వీరాంజనేయులు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



# పొలం పిలుస్తోంది

సుండుపల్లి, జనవరి22,ప్రభాతవార్త:



పొలం పిలుస్తోంది కార్యక్రమం సుండుపల్లి3 రైతు సేవా కేంద్రం పరిధిలోని పెద్ద మాదిగ పల్లి గ్రామంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ బి. చంద్ర నాయక్ హాజరయ్యారు ఈ కార్యక్రమంలో జేడీఏ మాట్లాడుతూ ఈ రబీ సీజన్లో రైతు సోదరులందరూ కూడా ఈ పంట నమోదు సంబంధిత ఆర్.ఎస్.కే సిబ్బంది దగ్గర నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే ఈ కేవైసీ కూడా కచ్చితంగా చేయించుకోవాలని తెలియపరిచారు. వాటి యొక్క ప్రయోజనాలను కూడా తెలియపరచడం జరిగినది. ముఖ్యంగా రైతు సోదరులను ఉద్దేశించి ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని తెలియపరిచారు. మరియు పంటలలో ఆశించే చీడపీడలు తెగుళ్ల యొక్క ఉధృతిని NPSS అనే యాప్ ద్వారా తెలుసుకొని వాటి యొక్క నివారణ చర్యలను కూడా చేపట్టవచ్చునని, అదేవిధంగా ఈ రబీ సీజన్లో ఉలవ పంట యొక్క సూపర్ చెక్ రికార్డును కూడా క్షేత్రస్థాయిలోకి వెళ్లి తనిఖీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మహబూబ్ బాషా, వెంకట మోహన్ వ్యవసాయ అధికారి (టెక్నికల్) జెడిఏ కార్యాలయం, ఆర్ఎస్.కే సిబ్బంది ముకుంద, రామకృష్ణ, ఏపీసీయన్ఎఫ్ సిబ్బంది రామాంజులు, రైతులు, గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొనడం జరిగినది.

# ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించండి

బద్వేలు, జనవరి 22 , ప్రభాతవార్త

రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా జి . ఈ. రెనె వబుల్ వైండ్ మిల్స్ కంపెనీ, స్థానిక పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనపై, రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలలు, పాఠశాలల ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని. అర్బన్ సీఐ రాజగోపాల్ మాట్లాడుతూ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం, రవాణా, పోలీసు తదితర శాఖల సమన్వయంతో వాహనాల ప్రయాణం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పలువురు వాహనదారులకు సూచనలు ఇస్తూ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అలాగే కారు ప్రయాణంలో సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని, ముఖ్యంగా 18 సంవత్సరాల లోపు పిల్లలకు ఏ వాహనాన్ని నడిపేందుకు ఇవ్వరాదని తెలియజేశారు. అంతేకాక వాహనం నడిపే వారు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు తమ దగ్గర ఉంచుకోవాలని, అలాగే మద్యం తాగి వాహనాలు నడిపితే మరణానికి ఆహ్వానం పలికినట్లేనన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎస్ఐలు సత్యనారాయణ, రవికుమార్, కంపెనీ ప్రతినిధులు, పాఠశాల కళాశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు



# ఉపాధి కరవైపోతున్న జానపద కళాకారులు

## - ఆదుకోకుంటే కనుమరుగే..!

(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)

రానురాను పౌరాణిక, జానపద కళారూపాలు కనిపించకుండా పోతున్నాయి. పాఠశాలల స్థాయి విద్యార్థులకు వివిధ సంస్థలు నిర్వహించే సాంస్కృతిక పోటీల్లో కూడా ఎక్కువగా సాంఘీక నాటికలు, నాటకాలు ప్రదర్శిస్తున్నారు. పౌరాణిక నాటకాల్లో అవసరమైన వేషధారణకు కనీసం రూ.1500 నుండి రూ.2500 వరకు ఖర్చవుతుండడం వల్ల ఈ కళారూపాలు కనుమరుగయ్యే పరిస్థితికి వచ్చాయి. ఒక పౌరాణిక నాటకం స్టేజిపైన ప్రదర్శించాలంటే ఆ నాటకంలో కనీసం పది మంది వరకు ఉండే పాత్రలకు ఎంత కాదన్నా వేలల్లో ఖర్చవుతుండడం వల్ల ఎక్కువగా సాంఘీక నాటకాలకే ప్రాధాన్యత ఇచ్చే పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని నాటక సమాజాలు మాత్రం పౌరాణిక నాటకాలు ప్రదర్శిస్తున్నా ఇవి కేవలం నాటకపరిషత్‌లు జరిగినప్పుడే సాధ్యమవుతున్నది. ఒక నాటక పరిషత్ భారీ స్థాయిలో జరపాలంటే కనీసం లక్షల్లో ఖర్చయ్యే పరిస్థితుల్లో నాటక పరిషత్‌లు జరపడం కూడా తగ్గిపోతుంది. ప్రభుత్వ పరంగా కళాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నా సాధిస్తున్న లక్ష్యాలు నామమాత్రంగా ఉన్నాయి. ఇలాగే ఇంకొన్నాళ్లు పరిస్థితులు కొనసాగితే మన పూర్వీకుల సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే కళారూపాలను మనం శాశ్వితంగా కోల్పోయే ప్రమాదముంది. జానపద కళారూపాలకు ఖర్చు తక్కువగా ఉన్నప్పటికి వీటిని ప్రదర్శించడం అంత సులువు కాదు. అయితే ఇప్పటికి గ్రామీణ ప్రాంతాల్లో జానపద కళారూపాలకు అగ్రస్థానం ఉంది. జానపద, పౌరాణిక కళారూపాలకు ఆదరణ ఉన్నప్పటికి పోషకులు లేక అవి కనుమరుగయ్యే స్థితికి చేరుకుంటున్నాయి. సమాజంలో రాజకీయ, సాంఘీక పరంగా మార్పులు, వచ్చినా ఈ కళారూపాలు నేటికి చెక్కు చెదరలేదు. అడపాతడపా ఆంజనేయ స్వామి, శ్రీరాములు, శ్రీకృష్ణుడు వేషధారణలతో పాటు జాతీయ నాయకులైన మహాత్మాగాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ తదితర నాయకుల వేషధారణలతో మన కళాకారులు వచ్చి పొట్టకూటి కోసం బిక్షం అడుక్కునే పరిస్థితుల్లో ఉన్నారంటే పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. గతంలో యక్షగాన ప్రదర్శనలు, పగటి వేషాలు, వీధినాటకాలు, తోలు బొమ్మలాటలు, బుర్రకథ, హరికథ, మన పురాతన జానపద పౌరాణిక కళారూపాలకు నిదర్శనంగా అక్కడక్కడా జరుగుతున్నాయి. యక్షగాన ప్రదర్శనలు, వీధి నాటకాలు,



తోలుబొమ్మలాటలు దాదాపుగా వీధి దీపాల వెలుతురులో ఆరుబయట నాటక ప్రదర్శనను గతంలో ఆస్వాదించేవారు. కాలానుగుణంగా ఆధునాతన భవంతిలో విజ్ఞానంతో రూపొందించిన కర్టన్లు, మైకులు, దేదీప్యమానంగా వెలిగే విద్యుత్తు దీపాల కాంతిలో నాటక ప్రదర్శనలు నేడు జరుగుతున్నాయి. అయితే సినిమాలు టీవీలు, డిష్ యాంటీనాలు, సెల్ ఫోన్లు, ఎక్కువ కావడంతో ఈ నాటక ప్రదర్శనలకు కూడా గడ్డు పరిస్థితులు ఏర్పడ్డాయి, ఒకనాటి సంస్కృతికి చిహ్నంగా నిలిచిన వీధి నాటకాలు పండుగలు, ఉత్సవాల్లో ప్రదర్శిస్తుండడటం ఒక విధం గా సంతోషించాల్సి ఉంది. ప్రభుత్వం జానపద, పౌరాణిక కళారూపాల అభివృ ద్ధికి కనీసం తమ ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసమైనా ఉపయోగించి ఆదుకు నేందుకు చర్యలు గైకొనాల్సి ఉంది. మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే కళారూపాలు కనుమరుగు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రస్తుతం ఎంతో కాలంగా కళారంగాన్ని నమ్ముకొని వస్తున్న కొన్ని కుటుంబాలు నాటకాల్లో వాడే దృశ్య మాలికలు, గదలు, కిరీటాలు, దుస్తులు, కత్తులు, ఇతర వస్తువులు అద్దెకిస్తూ నెట్టుకొస్తున్నాయి. రానున్న రోజుల్లో మన సంస్కృతి భావితరాలు మరచిపోకుండా ఉండేందుకు ప్రభుత్వం జానప దాలు కనుమరుగు కాకుండా

# కోటకొండ పొలాల్లో శ్రీ మహావిష్ణువు విగ్రహం

**తంబళ్లపల్లె జనవరి 22 ప్రభాతవార్త ః**

తంబళ్లపల్లె మండలం కోటకొండ పంచాయతీ ఏటిగడ్డ పల్లె సమీపంలో గత రెండు రోజుల క్రితం పొలం ట్రాక్టర్‌తో దుండుతుండగా రెండు దేవత విగ్రహాలు బయటపడి సంచలనం కాగా నేడు ఏకంగా మహావిష్ణువు అవతార పురుషుడి విగ్రహం బయటపడడంతో మండలంలో ఈ వార్త సంచలనంగా మారింది. బుధవారం మొన్న దొరికిన రెండు విగ్రహాల పొలంలో మరో మారు ట్రాక్టర్‌తో స్థానిక కౌలు రైతులు దున్నుతుండగా శ్రీ మహావిష్ణువు రాత్రి విగ్రహం బయటపడింది. దీంతో కోటకొండ పంచాయతీ పరిధిలోని జనాలు తండోపతండాలుగా తరలివచ్చి స్వామివారి విగ్రహాన్ని దర్శించి పూజలు నిర్వహించారు. విషయం తెలుసుకున్న తాసిల్దారు హరికుమార్, ఎస్ఐ లోకేష్ రెడ్డిలు సంఘటన స్థలానికి చేరుకొని బయటపడిన శ్రీ మహా విష్ణు అవతార పురుషుడి విగ్రహాన్ని పరిశీలించారు. రాతి విగ్రహాలు బయటపడిన పొలాన్ని ఎవరు దున్నరాదని ఆ కౌలు రైతులకు ఆదేశించారు. విగ్రహాలు లభించిన ప్రాంతంలో పురాతన ఆలయ అవశేషాలు ఉంటాయని ఇంకా పలు వివరాల పరిశీలన కోసం పురావస్తు శాఖ అధికారులకు పిలిపించి విగ్రహాల పరిశోధన తోపాటు ఆ ప్రాంతంలో పురాతన అవశేషాలను గుర్తించడానికి చర్యలు చేపడతామని తాసిల్దారు





విలేకరులకు తెలిపారు. సుమారు మూడు అడుగుల ఎత్తు గల శ్రీ మహా విష్ణు అవతార పురుషుడి రాతి విగ్రహం బయటపడిన విషయం తెలుసుకున్న మండలంలోని పలువురు కోటకొండ కు చేరుకొని స్వామివారి విగ్రహాన్ని దర్శించి తరలివస్తున్నారు. ఏదేమైనా పురావస్తు శాఖ అధికారులు నిశితంగా త్రవ్వకాలు జరిపితే పురాతన ఆలయ అవశేషాలు తోపాటు ఆ ప్రాంత విశిష్టత గురించి బయటపడే అవకాశం ఉందని స్థానిక ప్రజలు చెప్పుకుంటున్నారు.

# డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**రాయచోటి, జనవరి 22 ప్రభాతవార్త**

కంప్యూటర్ ల్యాబ్‌ను ఉపయోగించుకొని డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి విద్యార్థులకు సూచించారు. బుధవారం రామాపురం మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఐసిఐసిఐ బ్యాంకు వారు కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా అందించిన నిధులతో ఏర్పాటు చేసిన 20 కంప్యూటర్లు గల కంప్యూటర్ ల్యాబ్‌ను, ఆస్ట్రానమీ ల్యాబ్‌ను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రస్తుతం మనం కృత్రిమ మేధతో పోటీపడే ప్రపంచంలో ఉన్నామని, అందువల్ల డిజిటల్ నైపుణ్యాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఐసిఐసిఐ బ్యాంకు వారు తమ నిధులతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను మరియు ఆస్ట్రానమీ లాబ్ను విద్యార్థులు అందరూ ఉపయోగించుకుని వృద్ధిలోకి రావాలన్నారు. ఐసిఐసిఐ బ్యాంకు వారు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఏపీ మోడల్ పాఠశాలకు ల్యాబ్ లను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. తాను చదువుకునేటప్పుడు ఇలాంటి అవకాశాలు లేవని ఇప్పటి విద్యార్థులకు అవకాశాలు మెండుగా ఉన్నాయని, వాటిని సరిగ్గా ఉపయోగించుకుంటే గొప్ప స్థాయికి వెళ్ళవచ్చని విద్యార్థులకు సూచించారు. కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లను మంచి విషయాలకు మరియు నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఉపయోగించుకోవాలని, సోషల్ మీడియాను ఉపయోగించవద్దని సూచించారు. అనంతరం పాఠశాలలో అన్ని వసతులు బాగున్నాయా లేదా అని విద్యార్థులను అడగగా అన్ని వసతులు బాగున్నాయని వారు జవాబు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ డిఇఒ శివ ప్రకాష్ రెడ్డి, ఐసిఐసిఐ బ్యాంకు రాయచోటి శాఖ మేనేజర్ ఏసుదాసు, తదితరులు పాల్గొన్నారు.



# మునిసిపాలిటీ నీటిని ఇంటి నిర్మాణాలకు వాడడం ప్రమాదకరం

**బద్వేల్ అర్బన్, జనవరి 22 ,ప్రభాతవార్త**

మునిసిపాలిటీలో సరఫరా చేసే త్రాగునీరును ఇంటి నిర్మాణాలకు వాడడం ప్రమాదకరమని, కారణం ఆ నీటిలో క్లోరిన్ వుండటం వలన ఇంటి నిర్మాణాలు త్వరగా పాడవుతాయనీ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. బుధవారం పలు వార్డులలో పర్యటించిన ఆయన మాట్లాడుతూ చాలా మంది పురపాలక సంఘం ద్వారా అందించే త్రాగునీరు మునిసిపాలిటీ అనుమతి లేకుండా ఇంటి నిర్మాణ పనులకు, స్లాబ్, క్యూరింగ్ మరియు ఇతర నిర్మాణ పనులకు వాడుతున్నారు. బ్రహ్మసాగర్ నుండి మునిసిపాలిటీ అందించే త్రాగునీటిలో తగు మోతాదులో క్లోరిన్ వుండడం వలన సదరు నీటిని స్లాబ్, క్యూరింగ్ ఇతర ఎలాంటి నిర్మాణ పనులకు వాడిన స్లాబ్ పెలుసులు ఊడిపడటం వంటివి జరుగుతాయన్నారు. నీరు సరఫరా చేయు సిబ్బంది నిత్యం తిరుగుతూ ప్రజలకు పై విషయాల అవగాహన కల్పించి ఎవరైతే అట్లు కనెక్షన్ తీసుకున్నరో ఆ కుళాయి కనెక్షన్ లు తక్షణమే తొలగించాలన్నారు. తొలగించక పోతే వారిపై చట్టపరమైన కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. అలాగే నీటి సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని నీరు వదిలే టైమింగ్ తెలియజేశారు. ఎక్కడైనా నీటిసరఫరాలో అంతరాయం కలిగితే నేరుగా తన దృష్టికి తీసుకొని రావాలని తెలియజేశారు.



**సచివాలయాన్ని ఆకస్మికతనిఖీ చేసిన కమీషనర్ :**

శ్రీకృష్ణదేవరాయ నగర్ వీధిలో ఉన్న సచివాలయాన్ని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. తనఖీ లోభాగంగా మూవ్మెంట్ రిజిస్టర్, హాజరు పట్టిక, కంప్లైంట్ రిజిస్టర్, కుళాయి కనెక్షన్ లు రెగ్యులరైజ్ రిజిస్టర్ ఇంటి పన్నులు వసూళ్లరిజిస్టర్, హౌసింగ్ 2.0 అప్లికేషన్స్ వంటివి పరిశీలించారు. శ్రీ కృష్ణ దేవరాయనగర్ పరిధిలో సుమారు 500 వరకు అక్రమ కులాయి కనెక్షన్లు వున్నాయని అవన్నీ కూడా ఈ నెలాఖరు లోపు రెగ్యులర్ చేయించాలని సిబ్బందికి సూచించారు.

# మిట్స్ విద్యార్థులు 3D ప్రింటర్ల కోసం వినూత్నమైన ఫిలమెంట్

**కురబలకోట, జనవరి 22 ప్రభాతవార్త**

మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్) లోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో చివరి సంవత్సరం విద్యార్థులు ఫ్యూజ్డ్ ఫిలమెంట్ ఫ్యాబ్రికేషన్ (FFF) 3దీ ప్రింటర్లకు అనుగుణంగా ఎక్స్‌ట్రూషన్ ప్రక్రియ ద్వారా 3దీ ప్రింటింగ్ ఫిలమెంట్‌లను విజయవంతంగా తయారు చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రూపశ్రీ ఓజా మార్గదర్శకత్వంలో రూపొందించబడిన ఈ ప్రాజెక్ట్, స్థిరమైన మరియు ఖర్చుతో కూడుకున్న 3దీ ప్రింటింగ్ పరిష్కారాల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను పరిష్కరిస్తుంది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఎస్. ఆదిల్, వై. చైతన్య కుమార్, వై. ధనేష్ రెడ్డి, యు. జయ సూర్య మరియు వి.పీ మహేంద్ర ల విద్యార్థుల బృందం విఫలమైన మరియు విస్మరించబడిన 3దీముద్రిత భాగాలు వంటి రీసైకిల్ చేయబడిన పాలిమర్ వ్యర్థాలను అనగా ప్లాస్టిక్ నీటి సీసాలు, ప్లాస్టిక్ సంచులు మొదలైనవి ఉపయోగించి ఫిలమెంట్‌లను తయారు చేయడంపై దృష్టి సారించారు. రంగు లలో ఎరుపు, తెలుపు మరియు నలుపు ల ద్వారా క్రమబద్ధీకరించబడిన ఈ పదార్థాలను ముక్కలు చేసి, ఫ్యూజ్డ్ ఫిలమెంట్ ఫ్యాబ్రికేషన్(FFF 3D) ప్రింటర్‌లకు అనువైన అధిక నాణ్యత ఫిలమెంట్‌ల ను సృష్టించామని విద్యార్థులు తెలిపారు. ఇందు లో ఉపయోగించిన పదార్థాలను పునర్వినియోగ ఫిలమెంట్‌లుగా రీసైక్లింగ్ చేయడం ద్వారా, ల్యాండ్‌ఫిల్ ప్రభావాన్ని తగ్గించ డం ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల కలిగే తీవ్రమైన పర్యావరణ ఆందోళనను ఈ ప్రాజెక్ట్ పరిష్కరిస్తుంది అని అన్నారు. అధికనాణ్యత ఫిలమెంట్ ఉత్పత్తిని నిర్ధారించడానికి ఎక్స్‌ట్రూషన్ ఉష్ణోగ్రత, శీతలీకరణ సమయం మరియు వ్యాసం స్థిరత్వం వంటి కీలక పారామితులను బృందం పరిశోధించింది. మెకానికల్ రీసైక్లింగ్ పద్ధతులను ఉపయోగించి, ఈ ప్రాజెక్ట్ కొత్త 3దీ ప్రింటర్ ఫిలమెంట్‌ల తయారీలో ప్లాస్టిక్ వ్యర్థాలను తిరిగి పొందే మరియు తిరిగి ఉపయోగించుకునే సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది అని అన్నారు. ఇళ్ళు, కార్యాలయాలు, విద్యాసంస్థలు మరియు పరిశ్రమలలో 3D ప్రింటర్‌లకు పెరుగుతున్న డిమాండ్‌తో, ఈ చొరవ విభిన్న అనువర్తనాల కోసం



ఫిలమెంట్ తయారీ పద్ధతుల పురోగతికి దోహదం చేస్తుంది అని, ఈ ప్రాజెక్టు ఫలితాలు 3D ప్రింటింగ్ అప్లికేషన్ల కోసం ఫిలమెంట్ ఉత్పత్తి సామర్థం మరియు విశ్వసనీయతను పెంచుతూ స్థిరమైన అభివృద్ధిని నొక్కి చెబుతున్నా యి అని అన్నారు. ఈ పరిశోధన విద్యార్థుల ఆవిష్కరణ పట్ల అంకితభావం మరియు ప్రపంచ పర్యావరణ సవాళ్లను పరిష్కరించడంలో వారి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది అని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ ప్రాజెక్ట్ తయారుచేసిన విద్యార్థులను తయారుచేసిన విద్యార్థులను మరియు అధ్యాపకులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ భాస్కరన్ తదితరులు అభినందనలు తెలియజేసారు.

## కోదండ రామాలయంలో

# విష్ణు సహస్త్రనామం పారాయణం



**బద్వేలు అర్బన్, జనవరి 22 , ప్రభాతవార్త :**

పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో వెలసిన శ్రీ కోదండ రామాలయంలో బుధవారం సాయంత్రం ఆలయ కమిటి అధ్యక్షులు పేర్ల జనార్ధన్‌రావు, సెక్రటరీ బచ్చు నాగేశ్వరరావు, మరియు పలువురు కమిటి సభ్యుల ఆద్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్య రామమందిరం విగ్రహ ప్రతిష్ట జరిగిన ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పలు ఆర్య వైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, వనితాక్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, పలువురు మహిళల ఆద్వర్యంలో విష్ణు సహస్ర పారాయణాన్ని శాస్త్రోక్తంగా స్వామివారి సన్నిధిలో చేపట్టి పలువురికి వివరించారు. అనంతరం లక్కి డ్రిప్ ద్వారా ఒడిబియ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్కిడ్రిప్‌లో అమ్మవారిశాల ఆలయ మేనేజర్ ముచ్చర్ల శ్రీనివాసులు సతీమణి లక్ష్మిదేవికి కొలిశెట్టి గీతాలక్ష్మి ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహించారు. అలాగే తులసి బాగ్యమ్మకు వడిబియ్యం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైవీయూ పాలకమండలి సభ్యులు కొండపల్లి చిన్న సుబ్బారావు మాట్లాడుతూ అయోధ్య రామమందిర మొదటి వార్షికోత్సవం పురస్కరించుకుని విష్ణుసహస్ర నామంతోపాటు ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమన్నారు. ప్రజలందరూ శ్రీ కోదండరామస్వామి ఆశీస్సులు ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో వల్లం కొండు శారద, కళ్యాణి, తులసి వరలక్ష్మి, వసుందరతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## అఘాయిత్యాలు, దౌర్జన్యాలు

# వైకాపా ప్రభుత్వంలోనే కోకొల్లలు

**రాయచోటి, జనవరి 22 ప్రభాతవార్త:**



బుధవారం అఘాయిత్యాలు, దౌర్జన్యాలు గత వైకాపా ప్రభుత్వంలో కోకొల్లలు జరిగాయని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో రాయచోటిలో బాలికపై అఘాయిత్యం ఘటనపై మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్పందించి ఎన్డీఏ నాయకులుపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ లో పాలన సజావుగా, రాజ్యాంగబద్ధంగా నడుస్తుందన్నారు. ఒక సంఘటననుభూతద్దంలో చూపించి రాష్ట్రంలో ఏదో జరిగిపోతుందని విమర్శించడం తగదు అన్నారు. ఇలాంటి దురుద్దేశపురిత విమర్శలు చేయడం బాధాకరమన్నారు. బాలికపై లైంగిక దాడి చేసిన వారిపై చట్టపరంగా కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకుండా చూస్తామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రతి చోట దౌర్జన్యాలు, అఘాత్యాలు అనేకం జరిగాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఎటువంటి అలజడి లేకుండా రాష్ట్ర ప్రజలందరికీ పెద్దన్నలాగా సంరక్షిస్తున్నారన్నారు. అలాంటి ప్రభుత్వంపై జగన్ మోహన్ రెడ్డి విమర్శలు చేయడం తగదు అన్నారు. రాజకీయ విమర్శలు చేయడం బాధాకరమన్నారు.

# కూలడానికి సిద్ధంగా పాఠశాల భవనం

**సిద్ధవటం జనవరి22 ప్రభాతవార్త:**

మండలంలోని రామస్వామి పల్లె ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థినీ విద్యార్థులకు త్రాగునీటి సమస్య,, స్కూల్ పై భాగము నెరలు, బాటలు పట్టి కూలిపోవడానికి సిద్ధంగా ఉంది స్కూల్ హెడ్మాస్టర్ రెడ్డప్ప బుధవారం మాట్లాడుతూ ఎస్టి కాలనీలో 30 కుటుంబాల10 విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ నందు త్రాగునీటి సమస్య పరిష్కారం చేయాలని మధ్యాహ్న భోజనం అందించే వంట ఏజెన్సీ పై సుబ్బమ్మ విద్యార్థినీ విద్యార్థులకు భోజనం అందించక తాత్కాలికంగా పద్మ అనే మహిళ మెనూ అందిస్తుందని విద్యా కమిటీ చైర్మన్ పిల్లల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి కొత్త ఏజెన్సీ ఎన్నుకోవాలని గత కొన్ని ఏళ్లగా నీటి సమస్యతో ఇబ్బంది తలెత్తుతున్నాయని స్కూల్ పై కప్పు శిథిలావస్థకు చేరుకుందని ఎప్పుడు ఏమి జరుగుతుందో అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సమస్య పరిష్కారం చేయాలని అధికారులకు విన్నవించుకున్నారు. మండల విద్యాశాఖ అధికారి విలియం బాబు వివరణ కోరగా రామస్వామి పల్లె ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సమస్యలపై ఉన్నత అధికారులకు నివేదిక పంపించామని తాగునీటి సమస్య పరిష్కారం చేస్తామని నూతనంగా వంట ఏజెన్సీని విద్యా కమిటీ పిల్లల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి ఎన్నుకుంటామన్నారు.



# అక్రమ అరెస్టులకు,కేసులకు భయపడేది లేదు

**బద్వేలు అర్బన్, జనవరి 22 ,ప్రభాతవార్త**

అక్రమ అరెస్టులకు, కేసులకు భయపడేది లేదనీ బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. బుధవారం తెలుగు దేశం పార్టీ పెట్టిన అక్రమ కేసులకు అరెస్టై గత రెండు నెలల నుండి కడప సబ్ జైల్ నందు ఉన్న బద్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి న్యాయస్థానం ఆదేశాలు మేరకు బెయిల్ పై విడుదల కావడంతో ఆయనను కలిసి పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ టి.డి.పి పెట్టే అక్రమ కేసులకు భయపడేది లేదు అని ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అధికారం లోకి వచ్చినపట్టి నుండి దౌర్జన్యాలు, వై.యస్. ఆర్.సి.పి నాయకులు,కార్యకర్తలు పైన అక్రమ కేసులు,ఆస్తుల ధ్వంసం చేస్తూ భయబ్రాంతులకు గురి చేస్తూ పాలన కొనసాగుతుందని మండిపడ్డారు. ఎల్లకాలం ఒకే ప్రభుత్వం ఉండదు అని అధికారులు కూడా బాధ్యతగా ఉండాలని సూచించారు.మీరు పెట్టే కేసులకు భయపడేది లేదు మీరు ఇచ్చిన హామీలు అమలు అయ్యే వరకు ప్రజల పక్షాన వై.యస్.ఆర్.సి.పి పార్టీ పోరాడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో బద్వేల్ మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు సుందర రామిరెడ్డి,మున్సిపల్ జె.సి.యస్ అధ్యక్షుడు యద్దా రెడ్డి, జిల్లా సెక్రటరీ నాగేశ్వర్ రావు, జిల్లా యస్.సి సెల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కౌన్సిలర్స్ సత్యం, చెన్నయ్య, నాయకులు రాజ యాదవ్,చరణ్,ఇతర ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.



## పౌష్టికాహార పథకాలను

# సద్వినియోగం చేసుకోండి



**పీలేరు, జనవరి 22 ప్రభాతవార్తః**

అంగన్‌వాడీ కేంద్రాలలో అమలుచేసే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ పీడీ రమాదేవి అన్నారు. బుధవారం పీలేరు పట్టణం యలమంద క్రాస్‌కావలిపల్లె అంగన్‌వాడీ కేంద్రాలలో పీడీ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా చిన్నారుల అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించి మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెడుతున్నారా.. లేదా.. అని ఆరాతీశారు. చిన్నారులు స్పందించిన తీరుపట్ల పీడీ సంతప్తి వ్యక్తం చేశారు. పౌష్టికాహార పథకం పక్కదారి పట్టకుండా అంగన్‌వాడీ కార్యకర్తలు కషిచేయాలన్నారు. లబ్ధిదారులకు చేరకుండా పక్కదారిపట్టిస్తే కఠిన చర్యలు తప్పవని ఈసందర్భంగా ఆమె హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో మాతబాష అభివద్ధికి చిన్నారులకు తెలుగు అచ్చుపుస్తకాలు పంపిణీ చేశామని పీడీ అన్నారు. మాతబాష తియ్యదనాన్ని చిన్నప్పటి నుంచే ఆస్వాదించాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు ఈచర్యలు తీసుకున్నట్లు ఆమె తెలిపారు. జిల్లాలో 1030అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు ఉండగా 750 అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని, ఎలాంటి అద్దె లేకుండా 450 కేంద్రాలు నిర్వహిస్తున్నామని, ఈకేంద్రాలలో సుమారు 1.05 మంది చిన్నారులు అభ్యసనం కొనసాగిస్తున్నట్లు ఆమె అన్నారు. వీటిలో నాడు-నేడు పథకం లో 141 అంగన్‌వాడీ కేంద్రాలు వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్నాయని, ఇవి పూర్తి అయితే చిన్నారులకు పూర్తి సౌకర్యాలు కల్పించినట్లు అవుతుందని పీడీ అన్నారు. ఈకార్యక్రమంలో సీడీపీఓ రాజమ్మ, సూపర్‌వైజర్ అక్కాయమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు ఇందిర, అన్నపూర్ణ, సహాయకులు పాల్గొన్నారు.

# ఆస్పత్రి సమస్యలు పరిష్కారిస్తాం



**మదనపల్లెక్రైం, జనవరి 22 ప్రభాతవార్త :**

మదనపల్లె ప్రభుత్వాస్పత్రి సమస్యలను నెలరోజుల్లో పరిష్కరించి రోగులకు మెరుగైన వైద్యం అందేలా చేస్తానని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. బుదవారం ఆస్పత్రిని అకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఆస్పత్రి సమస్యలపై వైద్యశాఖమంత్రి సత్యకుమార్‌తో ఫోన్‌లో చర్చించారు. గత ప్రభుత్వం ఆస్పత్రిని బ్రష్టు పట్టించారని, వాటిని చక్కదిద్దే ప్రయత్నంలో వున్నామన్నారు. ఆసుపత్రిలో వున్న సిబ్బంది కొరత మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే భర్తీ చేస్తామని హామీ ఇవ్వటం జరగిందన్నారు. అలాగే ఆసుపత్రిలో మందుల కొరత తీవ్రంగా వుందని, క్వార్టర్‌కు రూ.30లక్షల విలువ చేసే మందులు కావాల్సి వుండగా, ప్రస్థుతం రూ.11లక్షల విలువైన మందులు మాత్రమే వస్తున్నాయని, వాటి బడ్జెట్ పెంచాలని కోరగా వెంటనే పెంచుతామని మంత్రి తెలిపటం జరిగిందన్నారు. దీంతో పాటు రెండు రోజుల క్రితం జరిగిన స్టాఫ్‌నర్సుల బదిలీలు ఆపేలా కృషి చేస్తున్నామన్నారు. ఆయన వెంట ఆసుపత్రి సిబ్బంది వున్నారు.

# అధైర్యపడకండి.. అండగా ఉంటా..



**గాలివీడు, జనవరి 22(ప్రభాతవార్త):**

అధికారాన్ని అడ్డుపెట్టుకుని వైసీపీ శ్రేణులను తప్పుడు కేసులతో భయబ్రాంతులకు గురిచేస్తున్న అధికార పార్టీ చర్యలతో ఏ ఒక్కరూ అధైర్యపడవద్దని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గాలివీడు ఘటనలో బెయిల్‌పై విడుదలైన కార్యకర్తలు, నాయకుల నివాసాలకు బుధవారం శ్రీకాంత్‌రెడ్డి స్వయంగా వెళ్లి వారిని పరామర్శించి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు .ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ గాలివీడుఘటనలో వైసీపీ కార్యకర్తలు, నాయకులు ఎటువంటి తప్పు చేయకున్నా కానీ అక్రమ కేసులు బనాయించారన్నారు. రాజకీయ కక్ష్య సాధింపులతో 21 రోజుల పాటు వారు కుటుంబాలకు దూరంగా, సంక్రాంతి పండుగ పూట వారు కుటుంబానికి దూరంగా జైల్లో ఉండటం బాధాకరమన్నారు. వారి కుటుంబసభ్యుల్లోని మనోవేదనను చూసినపుడు చాలా బాధేసిందన్నారు. వైసీపీకి వెన్నుదన్నుగా నిలుస్తున్న కార్యకర్తలు, నాయకులకు ఏ ఎకష్టం వచ్చినా తమ కుటుంబసభ్యుడి వలే తోడుగా నిలుస్తామన్నారు. వైసీపీ క్యాడర్‌ను నిర్వీర్యం చేయాలని అధికార పక్షం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా కార్యకర్తలు, నాయకులు, అభిమానులలో ధైర్యం చెక్కు చెదరలేదన్నారు. అబద్దాలను వాస్తవాలుగా నమ్మించేందుకు చంద్రబాబు సర్కారు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్నారు. అధికార పార్టీ వారు చేస్తున్న వేధింపులను సమిష్టిగా, ధైర్యంగా ఎదురొ ్కందామన్నారు. ప్రభుత్వాలు వస్తుంటాయి.. పోతుంటాయని న్యాయం, ధర్మం ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతమ్మ, మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, మండల కన్వీనర్ యదుభూషణ్‌రెడ్డి, మండల మైనార్టీ నాయకులు ఖాదర్‌మొహిద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణ్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆహారంలో నాణ్యత లోపిస్తే చర్యలు

## మున్సిపల్ కమీషనర్ ప్రమీళ

**మదనపల్లె, జనవరి 22 ప్రభాతవార్త :**

అన్నా క్యాంటిన్‌లో పేద ప్రజలకు నాణ్యమైన ఆహారం ఒడ్డించాలని మున్సిపల్ కమీషనర్ ప్రమీల తెలిపారు. బుధవారం నీరుగట్టువారిపల్లెలోని అన్నా క్యాంటిన్‌లో పేదలకు ఒడ్డిస్తున్న ఆహారాన్ని కమీషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పేదలు బుజిస్తున్న ఆహారాన్ని అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పేదలకు ఒడ్డించే ఆహారంలో నాణ్యత లోపించకుండా క్యాంటిన్ నిర్వాహకులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతిరోజూ మెనూ ప్రకారం పేదలకు భోజనం ఒడ్డించాలన్నారు. ఆహారం నాణ్యతతో పాటు రుచికరంగా ఉండాలన్నారు. రోజూ ఎంతమంది అన్నాక్యాంటిన్‌లో భుజిస్తున్నారో నిర్వాహకులను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం వారపుసంత సమీపంలోని అన్నా క్యాంటిన్‌లో నీటి వసతి, పరిశుభ్రతపై పరిశీలించారు. కమీషనర్ వెంట డిఈ శ్రావణి, సిబ్బంది పాల్గొన్నారు.

